ఓ అరక్షణంలో సుందర్ రక్తప్రసరణ స్తంభించిపోయినట్టయింది.

"ఏంటది?....ఏమిటి న్యూస్?"

"తవిటయ్య చావుబతుకుల్లో వున్నాడు. హరి మనుషులు పొడిచేశారట....యశస్వి హాస్పిటల్‌కి తరలించబోతుంటే హరి మనుషులు అడ్డం పడ్డారు. యశస్వి దెబ్బకి తట్టుకోలేక అంత పారిపోయారు. సమయానికి ఓ లారీ లాంటిది రోడ్డుమీద వస్తుంటే స్పృహ తప్పిన తవిటయ్యని హాస్పిటల్లో అడ్మిట్ చేశాడు యశస్వి." ఓ క్షణం ఆగేడు "చిత్రమే.... ఇంతదాకా ఇది మీకు తెలియకపోవడం- అవునూ నానీ వేటలో బిజీ అయిపోయారా? నా బొంద నానీ ఏంటి

మాస్టారు! మీకు తెలీలేదూ మేం రిక్వెస్టు చేసేసరికి యస్పీ రంగంలోకి స్వయంగా దిగేసి ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట్‌తో పర్సనల్ గా వచ్చి తవిటయ్య దగ్గర మొత్తం వాంగ్మూలం తీసేసుకున్నారు. మొత్తం అంటే మీరు కొట్టిన దగ్గరనుంచీ.... హాస్పిటల్లో అడ్మిట్ అయ్యేదాకా అంతా చెప్పేశాడు. ఒట్టు- అదే రేపు మీ పదివేల రూపాయల ప్రకటనతో బాటు పేపర్లో పబ్లిష్ కాబోతున్నది....."

రామాసూరి వెళ్లడానికన్నట్టు లేచాడు.

ఇప్పుడు సుందర్ ఇందాకటంత ఉత్సాహంగా లేడు

ఒళ్లంతా చెమటతో తడిసిపోయింది.

"మిస్టర్ సుందర్..... ఒక్కమాట! ఈ కురుక్షేత్ర సంగ్రామం చివరి దశకి చేరుకుంది. నానీ అనే ఓ పసికందుని పద్మవ్యూహంలో మీరంతా కలసి ఛేదించి గెలిచామని జబ్బలు చరుచుకోవాలనుకుంటున్నారేమో.... అంగబలం అర్థబలంగల మీ కౌరవ పక్షాన ఉన్న అవికూడా ధర్మ బలం గొప్పదని మా పాండవ పక్షపాతం వహించి మమ్మల్నే గెలిపించే తరుణం

ఆసన్న మై పోయింది. ఇప్పటికన్న మించిపోయింది లేదు. సర్వ నాశనమయితే తప్ప జ్ఞానోదయం కాని కౌరవ సేనలో ఒకడివికాక ప్రజారక్షకుడిగా అణువంత చరిత్రనైనా మిగుల్చుకునే ప్రయత్నం చెయ్-గుడ్ నైట్!"

రామసూరి వెళ్ళిపోయాడు.

అప్పుడు గుర్తొచ్చింది లోపల నానీ విషయం...... మెరుపు వేగంతో గది లోపలికి నడిచాడు.

నానీ లేడు.

అక్కడ కిటికీ తెరిచి వుంది.

సరిగ్గా ఇదే సమయంలో....

కిటికీ లోపలనుంచి బయటకు దూకడంలో ఒళ్లంతా గీరుకుపోయిన నానీ భయంతో పరుగెత్తుతూనే ఓ చోట రాళ్ళు తన్నుకుని నీరసం పడిపోయాడు.

ఆ చీకటివేళ వీధి మొగలోవున్న కొందరు వ్యక్తులు చేయూతనిచ్చి పైకి లేపారు.

వాళ్ళంతా తనను కాపాడాలనుకుంటున్న విలేఖరులే అనీ, అక్కడ రామసూరి కోసం నిలబడి వున్నారని నానీకి తెలీదు.

వాళ్ళూ గుర్తు పట్టలేదు.

ఏ మృత్యువో తరుముతున్నట్లు నీరసంగా పరుగెత్తి ఓ హోటల్లో దూరాడు అయిదు నిమిషాల్లో.

ఆకలిగా వుంది డబ్బులుంటేగాని ఏది పెట్టరని తెలిసి ఏడుపొచ్చింది.

అందర్నీ చూశాడు దీక్షగా.

"ఏయ్ ! ఎవరు నువ్వు?" ఓ బేరర్ అరిచాడు. మురికి బట్టల్తో, మకిలిపట్టిన ముఖంతో నిలబడ్డ నానీని చూస్తూ.... "ఏం కావాలి?" అడిగాడు.

చెప్పలేదు.... టేబిల్ పై వున్న మంచినీళ్ళ గ్లాసుని చూపించాడు.

"తాగెళ్ళు!" విసుగ్గా అన్నాడు.

అదే ఓ వరంలా అనిపించింది. ఆశగా గ్లాసందుకుని తాగబోతుంటే గ్లాస్ చేజారింది.

"ౖరేయ్......" బేరర్ కోపంగా పరుగెత్తుకొచ్చాడు.

"నీ పేరు..." అడిగారెవరో.

"నానీ" తేరుకుని జవాబు చెప్పి రొప్పుతూనే తల తిప్పిన నానీకి గుండె ఆగినంత పనైంది.

"నీ పేరు" అని అడిగిన వ్యక్తితోపాటు పక్కనే నిలబడ్డ మరో ఇద్దరు వ్యక్తుల్ని సునాయాసంగా గుర్తించాడు.

వాళ్ళు ఉదయం స్మశానంలో యశస్విని తలపై కొట్టి జీపెక్కించిన పోలీసులు.

ఎలుక పిల్లలా ముందు నిలబడ్డ బేరర్ కాళ్ల సందుల్లోంచి దూరి పరుగెత్తాడు...

"దొంగ.... దొంగ...."

* * * *

"సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం ౖపజ

అహంత్వా సర్వపాపేభ్యో మోక్ష్యయిష్యామి మాశుచ:"

శివాలయ ౖపాంగణంలో ఆ నిశిరాౖతి కాశీనాథశాస్ౖతి గంభీర స్వరం ౖపతిధ్వనిస్తూ అతడి కభిముఖంగా కూర్చున్న భక్తుల హృదయాల్లో జే గంటలను ౖమోగిస్తోమది.
ఆయన గొంతునించి జాలువారే తాత్వికతకి హరిత కళ్ళలో నీళ్ళు నిలిచాయి.

నిజానికి ఆమె ఆలయానికి వచ్చింది ఆధ్యాత్మికమైన ఆలోచనలతో కాదు.

ఆందోళనగా వుంది.... తను త్రికరణశుద్ధిగా కాంక్షించే యశస్వికి ఏ ఆపదా రాకూడదని దేవున్ని ఆర్థించాలని వచ్చింది.

ఎక్కడనుంచి వచ్చినా, ఎందుకు అతడి సన్నిధిని కోరుకున్నా ఇప్పుడామె అభిలాషించేది..... యశస్వి శ్రేయస్సుని మాత్రమే కాదు-దానితో ముడిపడి వున్న నానీ బ్రతుకుని కూడా- లేచిందామె.

గది బయటకొస్తూ ఒక్కసారి ఆఖరిసారిగా గర్భగుడి వైపు తిరిగి చూసింది.

చేతుల్ని జోడించింది.

"అభయాన్ని కోరిన ఎందరికో ఆసరాగా మారి నీ అస్తిత్వంతో ఇంకా ధర్మాన్ని కాపాడే దివ్యత్వాన్ని కోల్పోని కారుణ్యమూర్తీ.... నీ నామస్మరణమే శరణు కోరిన వారికి వరమైతే.... ఇప్పుడు నేను చేతులు జోడించి రక్షించమని నిన్ను అర్థించేది నా సఖున్ని కాదు... ఓ పసికందు ప్రాణాన్ని.... ఆ పసికందు కోసం
అహర్నిశలూ శ్రమిస్తూ ఇంకా యీ నేలపై మిగిలిన మరో నిజాయితీని.... ." సజల నేత్రాలతో ముందుకు కదిలింది.

హరిత.

ఆమెకిప్పుడు ప్రశాంతంగా వుంది.

ఆమె కారులో రాలేదు.

హోటల్‌కి ఆలయం దగ్గర కావటంతో నడుచుకుంటూనే బయలు దేరింది.
ఆమె నిర్మనుష్యంగా వున్న రోడ్డుపై నడుస్తుంటే అన్నారెవరో "ఎక్స్ క్యూజ్‌మి"

అప్పుడు చూసింది సమీపంలో ఆగిన టేక్సీని

"ఇక్కడ బ్రాహ్మణ అగ్రహారం ఎక్కడుందో చెబుతారా....?" అడిగాడు టేక్సీలోంచే.

"సారీ! నేనూ ఈ ఊరికి కొత్తే-" చెబుతూనే ఆ చీకటి మలుపు తిరగబోయింది.

"పోనీ-" ఈ సారి చాలా సమీపంగా వచ్చాడింకో వ్యక్తి "మీ పేరు చెబుతారా?".

ఆమె ఉద్రేకంతో ఏదో అనబోయింది.

కాని అవకాశం యివ్వని ఆ వ్యక్తి ఆమె నోరు నొక్కాడు ఒడిసి పట్టుకుని-

ఆమె జరుగున్నదేమిటో గ్రహించేలోగానే మరో ముగ్గురు మనుషులు ముందు వ్యక్తికి సహకరించారు.

హరితని టేక్సీ వెనుక భాగంలోకి నెట్టిన వ్యక్తులు "పోనీయ్" అన్నారు.

* * * *

"ఎవరు బాబు నువ్వు?" పురాణ కాలక్షేపాన్ని ముగించి గర్భగుడిలోకి వచ్చిన కాశీనాథశాస్త్రి అడిగాడు.

శివలింగానికి వెనుక నక్కి కూచున్న నానీ ముందు ఉలిక్కిపడ్డాడు. వెంటనే

భయంతో వణికిపోతూ- "లేదు తాతయ్యా! నేను దొంగని కాదు- వాళ్ళంతా అలా అంటున్నారు కాని- భయంతో ఇలా పరుగెత్తుకొచ్చా నన్న మాట- ఎందుకంటే మరేమో
అమ్మ దేవుడి పాట నేర్పిందిగా."

"ఎందుకూ-"

"భయమేసినప్పుడు పాడుకోమని-భయమెక్కువేసేసి అది మరిచిపోయానన్న మాట- వాళ్ళు చంపేస్తారని ఇందులోకొచ్చేశాను -దణ్ణం పెట్టుకుంటున్నా నన్న మాట-"

మృదువుగా నవ్విన కాశీనాథశాస్త్రి "ఏమని దణ్ణం పెట్టుకున్నావు?" అన్నాడు ఆప్యాయంగా .

"తాతయ్య నేర్పాడుగా...... కారుణ్య రూపాయ..... యమస్కరాయ శివాసమేతాయ..... నమ:శివాయ..... అదన్నమాట. అంతే గాని ఒట్టు తాతయ్యా! నేను దొంగని కాదు..."

"ఎవరన్నారు తండ్రీ! నిన్ను దొంగని......" ఆ పసికందు నోట అపశృతులతోనయినా దొర్లిన సంస్కృత శబ్దాలు శాస్త్రిగారి మనస్సుని శృతి చేసిన బీజాక్షరాలయ్యాయి.